క్లుప్తంగా

నియామకం



నియామక ఉత్తర్వులు అందుకుంటున్న నాగరాజు

వెదురుకుప్పం: బలిజ సంఘం జిల్లా అధ్యక్షుడి గా మండలంలోని కమ్మకండ్రిగకు చెందిన జీకే నాగరాజు నియమితులయ్యారు. మంగళవా రం చిత్తూరులో నిర్వహించిన సమావేశంలో ఆయ న్ను ఎన్నుకున్నారు. నాగరాజు మాట్లాడుతూ, బలిజల అభ్యున్నతికి శక్తివంచన కేకుండా కృషి చేస్తానని, అలాగే జిల్లాలో బలిజ కులస్తులను సంఘటితం చేసి వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపు తానన్నారు. తనపై నమ్మకంతో నేతలు రెడ్డి శేఖర్ రాయల్, గోపిరాయల్ ఈ పదవిలో నియమిం చారని పేర్కొన్నారు.

తాజా పీఆర్సీని విడుదల చేయాలి



పోస్టర్‌ను విడుదల చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు

పుత్తూరు: ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న డీఏను, తాజా పీఆర్సీని తక్షణం విడుదల చేయాలని ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పుత్తూరు తాలూకా నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో రండి.. టీ తాగుతూ మాట్లాడుకుందాం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగు లకు చెందిన పలు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా రండి.. టీ తాగుతూ మాట్లాడుకుం దాం పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో పుత్తూరు తాలూకాకు చెందిన పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

చెరుకు బకాయిలు ఇప్పించండి

నింద్ర: మండలంలోని నేతమ్స్ షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం రైతులకు ఇవ్వవలసిన బకాయిలు ఇప్పించాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కేంద్రం లోని చెరుకు ఏసీసీ ముత్యాలనాయుడును కలిసి రైతుల సమస్యపై చర్చించారు. కార్యక్రమంలో రైతు నాయకులు శ్రీనివాసుయాదవ్, ఆదినారా యణరెడ్డి పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి



ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

నగరి : ఇళ్లకు, దుకాణాలకు, పవర్‌లూమ్స్‌కు అమ ర్చుతున్న స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని సీపీఎం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. నగరి శాఖ కార్యదర్శి పెరుమాళ్ అధ్యక్షతన మంగళవారం విద్యుత్ శాఖ ఏడీ కార్యాలయం వద్దకు చేరుకున్న వారు ధర్నా చేశారు. అదానీ స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి, పెంచిన ట్రూ అప్ చార్జీలను రద్దు చేయా లన్న నినాదాలతో హోరెత్తించారు. సీఐటీయూ తిరుపతి జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో స్మార్ట్ మీటర్లను బిగిస్తుంటే టీడీపీ ప్రధాన కార్యదర్శి, నేటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వాటిని పగలగొ ట్టండని పిలుపునిచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పుడు అదే లోకేష్ స్మార్ట్ మీటర్లను బలవంతం గా అమర్చుతున్నారని చెప్పారు. ఇంత అరాచకం జరుగుతున్నా స్థానిక అధికారులు తమకు తెలియ దంటూ చేతులెత్తేస్తుండడం విడ్డూరంగా ఉంద న్నారు. సీపీఎం నాయకులు షణ్ముగం, జగదీష్, మైలు స్వామి, తంగరాజు, మురుగేశన్, బాబు, అరుణ్, జ్యోతి, అయ్యపన్, సందీప్, గోపి, నారా యణ స్వామి, ధనపాల్ పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించండి

గంగాధరనెల్లూరు : జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని గంగాధరనె ల్లూరు ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు తిరుమల విజ్ఞప్తి చేశారు. స్థానిక జర్నలిస్టులతో కలసి తహసీ ల్దార్ మహేష్‌కుమార్‌కు సమస్యలపై వినతిపత్రం ఇచ్చారు. జర్నలిస్టులపై జరిగిగే దాడులను నివా రించడానికి ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాల న్నారు. రాష్ట్ర ఏపీయూడబ్ల్యూజే ఈసీ సభ్యులు జయప్రకాష్, జిల్లా కమిటీ సభ్యు లు వెంకటేష్, రమేష్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఏంజీఆర్, యూనియన్ సీనియర్ నాయకులు జయచంద్ర, ఈసీ సభ్యులు మునికృష్ణ, సతీష్ పాల్గొన్నారు.

పశువ్యాధి నివారణ చర్యలు

నింద్ర: మండలంలోని పాడి రైతులు తమ పశువులకు వ్యాధులు రాకుండా నివారణ చర్యలు చేపట్టాలని మండల పశువైద్యాధికారి సంధ్య తెలిపారు. ఆమె మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో పశువు లకు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఆమె మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి నివారణకు తప్పని సరిగా టీకాలు వేయించాలన్నారు.

తలనీలాల వేలం

కార్వేటినగరం: స్థానిక స్కంధ పుష్కరిణి సమీపం లోని కుమారగిరి వద్ద నిర్వహించిన సుబ్రమణ్య స్వామి ఆడికృత్తిక మహోత్సవాల సందర్భంగా మంగళవారం తల నీలాలను బహిరంగ వేలం చేశారు. చెన్నైకు చెందిన వ్యక్తి రూ.1,27,000లకు వేలంలో తలనీలాలను దక్కించుకున్నారని ఆలయ కార్యనిర్వాహక అధికారి ఎం కృష్ణనాయక్ తెలిపారు. ఈ ఆదాయాన్ని ఆలయాభివృద్ధికి వెచ్చి స్తామన్నారు.

తడుకు ఆర్ఎస్ వద్ద సాగవుతున్న డ్రాగన్ పంట



ఫ్రూట్‌ను గ్రేడింగ్ చేస్తున్న కూలీలు





డ్రాగన్ ఫ్రూట్.. లాభాలు ఫుల్!

రైతులు కొత్త రకం పండ్ల తోటల సాగుపై దృష్టి సారించి మంచి ఫలితాలు సాధిస్తున్నారు. జిల్లాలో ప్రధాన వాణిజ్య పండ్ల సాగు అంటే టక్కున గుర్తొచ్చేది మామిడి ఒక్కటే. మామిడి కంటే ఎక్కువ ఆదాయాన్ని ఇస్తున్న డ్రాగన్ ఫ్రూట్ పం ట సాగుపై రైతులు మక్కువ చూపుతు న్నారు. ఈ పండ్లలో అధిక పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్లు ఉండడంతో ప్రజలు సైతం వీటిని కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. ఎక్కడో వియ త్నాం, సెంట్రల్ అమెరికాలో పుట్టిన ఈ పంట ఇప్పుడు మన రాష్ట్రంలోని పలు పల్లెల్లో విస్తరిస్తోంది. ఈ పంట సాగును మరింతగా పెంచడానికి గత ప్రభుత్వం రైతులకు సబ్సిడీనిచ్చి ప్రోత్సహించింది.

- కొత్త పండ్ల తోటలపై రైతాంగం దృష్టి
- తొలి ఏడాది పంట సాగు ఖర్చు రూ.4 లక్షలు
- ఒకసారి నాటితే 10 ఏళ్ల పాటు దిగుబడి
- ఎకరాకు రూ.6 లక్షల నికర ఆదాయం

పుత్తూరు: డ్రాగన్ ఫ్రూట్ పంట ఉష్ణమండల వాతా వరణానికి అనుకూలంగా ఉంటుంది. మొక్కలు నాటిన 8 నెలల తర్వాత పూత వస్తుంది. తొలి ఏడాది ఎకరాకు ఒక టన్ను దిగుబడి వస్తే, రెండవ ఏడాది నుంచి 4 టన్నుల వరకు దిగుబడి పెరు గుతూ పోతుంది. ఎకరా భూమిలో 8 అడుగులకు ఒక రాతి స్తంభం (కూసం)నాటి, ఒక్కో కూసానికి నాలుగు వైపులా 4 మొక్కలు నాటుకోవచ్చు. రాతి కూసాల వరుస వరుసకు 10 అడుగుల దూరం ఉం డాలి. ప్రతి రాతి కూసాలపైన పాత టైరును ఏర్పాటు చేసుకోవాలి. ఇలా సాగు చేయడం ద్వారా ఎకరాలో 400 కూసాలకు 1600 మొక్కలను నాటు కోవచ్చు. ఇందుకు ఎకరాకు రూ.4 లక్షల వరకు ఖర్చు అవుతుంది. జనవరి, ఫిబ్రవరి మాసాల్లో పం ట సాగు చేస్తే జూన్‌లో పూత వచ్చి, జూలై నుంచి పంట చేతికందుతుంది. అయితే తొలి ఏడాదిలో దిగుబడి ఆశించిన స్థాయిలో రాకపోయినా రెండవ ఏడాది నుంచి దిగుబడి క్రమేపి 4 టన్నుల వరకు పెరుగుతూ పోతుంది. టన్ను డ్రాగన్ ఫ్రూట్ ధర రూ.1.5 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు పలుకుతోంది. దీంతో ఎకరాకు రూ.6 లక్షల నుంచి 8 లక్షల వరకు ఆదాయాన్ని రైతులు అందుకుంటు న్నారు. రెండవ ఏడాది నుంచి ఎకరాకు రూ.50 వేలు వంతున సస్యరక్షణ చర్యలు చేపట్టాల్సి ఉం టుంది. ఇలా తక్కువ ఖర్చుతో కనీసం 10 నుంచి 15 ఏళ్ల పాటు నికర ఆదాయం అందుకోవచ్చు.

జిల్లాలో సాగు

ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని పుత్తూరు, వడమాల పేట, విజయపురం, నాగలాపురం, పిచ్చాటూరు, యాదమరి, కుప్పం మండలాల్లో డ్రాగన్ ఫ్రూట్ పం ట పరిమిత స్థాయిలో సాగవుతోంది. మొత్తంమీద సుమారు 300 ఎకరాల వరకు సాగవుతోంది. సాగైన పంట దిగుబడిని హైదరాబాద్, చెన్నై, బెం గుళూరు, విజయవాడ వంటి నగరాల్లోని మార్కెట్లకు తరలించేస్తున్నారు. డ్రాగన్ ఫ్రూట్‌కు మంచి గిరాకీ ఉండడంతో కొందరు వ్యాపారులు గ్రామాల్లోని తోటల వద్దకే వచ్చి కొనుగోలు చేసి తీసుకెళ్తున్నారు. దీంతో రైతుకు రవాణా ఖర్చులు సైతం మిగులుతోంది.

లాభదాయక పంట



తడుకు ఆర్ఎస్ వద్ద 5 ఎకరాల్లో డ్రాగన్ ఫ్రూట్ పంటను పండిస్తున్నాను. ఇతర పం టలతో పోలిస్తే ఈ పంట సాగు లాభదాయ కంగానే ఉంది. ప్రారంభంలో ఎకరాకు రూ.4 లక్షల వరకు ఖర్చు చేయాల్సి ఉం టుంది. తర్వాతి ఏడాది నుంచి ఏడాదికి రూ.50 వేలు వరకు ఎరువు, మందులకు ఖర్చు అవుతుంది. పంట తక్కువ ఉండడంతో డిమాండ్ బాగుంది. కనీసం పదేళ్ల వరకు నికర దిగుబడి వస్తుందన్న నమ్మకంతో ఉన్నాను.

- రాజేంద్రవర్మ, రైతు, తడుకు ఆర్ఎస్, వడమాలపేట మండలం

కొత్త పంట సాగు చేయాలని..



సంప్రదాయ పంటలే కాకుండా కొత్తరకం పంటలను సాగు చేయా లన్న ఆలోచనతో డ్రాగన్ ఫ్రూట్ పంట సాగు చేశాం. రెండు ఎక రాల్లో సాగుచేయగా తొలి ఏడాది పెట్టిన పెట్టుబడి వచ్చింది. రెండవ ఏడాది నుంచి ఖర్చు గణనీయంగా తగ్గిపోవడంతో ఆశించిన స్థాయిలో దిగుబడి వస్తోంది. ధర సైతం ఆశాజనకంగానే ఉంది. రీటైల్ అమ్మకాల ద్వారా మరింత ఆదాయం అందుకోవచ్చు. ఈ ఫ్రూట్‌ను ప్రజలు ఇష్టపడి కొనుగోలు చేస్తున్నారు.

-ఎస్.జలజ సుదర్శనవర్మ, ఒంటిమిట్ట, పుత్తూరు మండలం

పదేళ్ల పాటు నికర ఆదాయం



ఒకసారి డ్రాగన్ ఫ్రూట్ సాగు చేస్తే కనీసం పదేళ్ల పాటు నికర ఆదాయాన్ని అందిస్తుంది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో గత మూడేళ్లుగా ఈ పంట సాగవుతోంది. ప్రభుత్వం సైతం మొక్కలు, ఎరువులకు కలిపి హెక్టారుకు రూ.1.60 లక్షల సబ్సిడీ ఇచ్చి ప్రోత్సహిస్తోం ది. తొలి ఏడాది ఖర్చులో కేవలం పది శాతం ఖర్చు మాత్రమే ఇతర ఏడాదిల్లో వ్యయం చేయాల్సి ఉంటుంది. ఏటా నికర ఆదాయం పొం దవచ్చు. ఈ పంటపై రైతులు దృష్టి సారించాలి.

-బి.దశరథరామిరెడ్డి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, తిరుపతి

వేరుశనగలో సస్యరక్షణ చర్యలు చేపట్టండి

నింద్ర: వేరుశనగ పంటలను ఆశించే చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను మండల వ్యవసాయాధికారి తులసీరాం తెలిపారు. మండ లంలోని ఎలకాటూరు సమీపంలో మంగళవారం ఆయన వేరుశనగ పంటలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రైతులు సస్యరక్షణ చర్యలు అనుసరించాలని సూచించారు. వర్షాల నేపథ్యంలో వేరుశనగ పంటలకు పచ్చపురుగు, లద్దిపురుగు తెగుళ్ల నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు.

దారి సౌకర్యం కల్పించండి



కబ్జాకు గురైన రహదారి

శ్రీరంగరాజపురం : తమ ఇళ్లకు దారి సౌకర్యం కల్పించాలని కోరుతూ సోమవారం మండలంలోని పాతపాళ్యం దళితవాడ వాసులు తహసీల్దార్ లోక నాథపిళ్లైకు వినతిపత్రం ఇచ్చారు. వారు మాట్లాడుతూ, తమ గ్రామానికి గ్రామకంఠంలో 6 అడుగుల వెడల్పుతో రహదారి ఉండేదని, ఆ రహదారి కబ్జాకు గురైందన్నారు. సర్వే చేసి గ్రామా నికి రహదారి సౌకర్యం కల్పించాలన్నారు.

చెత్త నుంచి సంపద తయారీపై ప్రత్యేక శ్రద్ధ



వర్మీ కంపోస్టును పరిశీలిస్తున్న ఎంపీడీఓ విద్యావతి

పాలసముద్రం (కార్వేటినగరం): గ్రామాల్లో పారి శుధ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవా లని, చెత్త నుంచి సంపద తయారీపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీడీఓ విద్యావతి ఆదే శించారు. మంగళవారం శ్రీకావేరిరాజుపురం గ్రామ సచివాలయ పరిధిలోని చెత్త సేకరణ కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. చెత్త నుంచి ఎరువు తయారు చేసి విక్రయిస్తే పంచాయతీకి ఆదాయం లభిస్తుంద ని, గ్రీన్ అంబాసిడర్లతో ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తను సేకరించి, చెత్త నుంచి ఎరువు తయారీ కేంద్రాలను అభివృద్ధి చేయాలన్నారు. కార్యక్రమం లో సర్పంచ్ గాలి మహేష్, ఈఓఆర్డీ సత్యనారా యణ, గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

ఐక్యతతో పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం



మాట్లాడుతున్న ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు గురవారెడ్డి, నాయకులు

శ్రీరంగరాజపురం : నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ బలోపేతానికి అందరూ ఐక్యమత్యంతో కృషి చేయాలని జిల్లా ఉపాధ్యక్షులు గురవారెడ్డి కోరారు. మంగళవారం స్థానికంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. ప్రస్తుతం నియోజకవర్గంలోని గ్రామాలన్నింటా వైఎస్సార్ సీపీ బలోపేతం అవుతోందని, అయితే ఎల్లో మీడియా దీనిపై అసత్య వార్తలు ప్రచురిస్తున్నాయ ని, వీటిని నమ్మరాదన్నారు. పార్టీ అధిష్టానం ఎవరి నైతే ఇన్‌చార్జిగా ప్రకటించిదో వారి వెనుకే పార్టీ నాయకులు, కార్యకర్తలు నడవాలన్నారు. ఈ విషయంలో ఎవరూ గందరగోళానికి గురికావా ల్సిన అవసరం లేదన్నారు. సమావేశంలో జిల్లా క్రియాశీలక కార్యదర్శి కుప్పయ్య, నియోజకవర్గ సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు మణి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్యామ్, మండల రైతు అధ్య క్షుడు సుబ్బనాయుడు, నాయకులు జనార్ధన్, హరి రెడ్డి, సెల్వరాజ్, సతీష్, సుబ్రమణ్యం, భరత్, మాజీ సర్పంచ్ సుధ, లోకరెడ్డి పాల్గొన్నారు.

చరిత్రాత్మకం..ఆలయాల నిర్మాణం

- పేదల సంక్షేమం కోసం పనిచేసింది జగనన్న ప్రభుత్వమే
- మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి



వరసిద్ధి వినాయక ఆలయాన్ని సందర్శిస్తున్న మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, నేతలు

వెదురుకుప్పం: వైఎస్సార్‌సీపీ హయాంలో గ్రామాల్లో చేపట్టిన కొత్త ఆలయాల నిర్మాణాలతో పాటు శిథిల క్షేత్రాలకు పూర్వ వైభవం తీసుకొచ్చి చరిత్ర సృష్టించినట్లు మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి తెలిపారు. గడిచిన 70 ఏళ్లుగా జరగని ఆలయాల అభివృద్ధి జగనన్న సీఎం అయ్యాక జరిగిందన్నారు. గంగాధరనెల్లూరు నియోజకవర్గంలో సుమారు 142 గ్రామాల్లో ఎం డోమెంట్ ద్వారా కొత్త ఆలయాలను నిర్మించినట్లు తెలిపారు. మండలంలోని సీఆర్ కండ్రిగ ఎస్సీ కాల నీలో అప్పట్లో మంజూరైన శ్రీవరసిద్ధి వినాయక స్వామి ఆలయం పూర్తి కావడంతో ఆయన వైఎస్సా ర్‌సీపీ నేతలతో కలిసి మంగళవారం ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందన్నారు. అంతకుముందు బందార్లపల్లెలో విద్యావిభాగం మండల అధ్యక్షుడు జగదీశ్‌రెడ్డి ఇంట్లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు సుకుమార్, ఎంపీటీసీ మునిచంద్రారెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు బండి గోవర్ధన్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పద్మనాభరెడ్డి, ఉపాధ్య క్షులు చిరంజీవిరెడ్డి, గోవిందన్, కార్యనిర్వాహక జిల్లా కార్యదర్శి రామయ్య, బూత్ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివాజీ, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు బండి హేమసుందర్‌రెడ్డి, పంచాయతీ వింగ్ జిల్లా కార్యదర్శి గోవిందయ్య, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు రాధిక, నియోజకవర్గ కార్య దర్శి బీమశంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తడి-పొడి సాగు పద్ధతిపై శిక్షణ



నీటి యాజమాన్యాన్ని వివరిస్తున్న డీపీఎం, వ్యవసాయ నిపుణులు

నగరి :తడి పొడి సాగు పద్ధతిని అవలంభిస్తే తక్కువ నీటితో దిగుబడి తగ్గకుండా వరిని పండిం చవచ్చని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనే జర్ వాసు అన్నారు. మండలంలోని ఎం.కొత్తూరు రైతు సేవా కేంద్రంలో మంగళవారం ప్రత్యా మ్నాయ తడి, ఆరబెట్టే పద్ధతిపై రైతులకు శిక్షణ అం దించారు. ఆయన మాట్లాడుతూ తక్కువ నీటితో ఎక్కువ ఉత్పాదకత సాధించేందుకు అంతర్జాతీయ వరి పరిశోధన సంస్థ వారు తడి పొడి విధానాన్ని రూపకల్పన చేశారన్నారు. రైతుల పొలాలకు వెళ్లి పైపులు అమర్చి నీళ్లు ఎలా ఉంచాలో ప్రత్యక్షంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ కవిత, వ్యవసాయ అధికారి రాఘవేంద్రయాదవ్, ఎస్ ఎఫ్ఏటీ నాంచారమ్మ, మార్కెటింగ్ ఎస్ఎఫ్ఏ పైజు నిషా, ఎస్ఎఫ్ఎంటీ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఆధునిక పద్ధతులపై రైతులకు అవగాహన

నింద్ర: ఆధునిక పద్ధతుల్లో వరి సాగు విధానంపై రైతులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా శిక్షణ అధికారి వాసు తెలిపారు. ఆయన మంగళవారం మండలంలోని అత్తూరు ఆర్ఎస్‌కేలో శిక్షణ కార్య క్రమం నిర్వహించారు. వాసు మాట్లాడుతూ రైతులు వరి సాగులో ప్రత్యామ్నాయ పద్ధతులను అనుసరించం వలన అధిక దిగుబడులు సాధించ వచ్చన్నారు. అనంతరం రైతులకు పంట పొలాల్లోకి వెళ్లి క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కో- ఆర్డినేటర్ నాంచారమ్మ, పైజూనిషా, రాజా, ఏవో తులసీరాం, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత శిక్షణతో ఉపాధి అవకాశాలు



సర్టిఫికెట్లు అందుకున్న వారితో అధ్యాపక బృందం

పుత్తూరు: స్కిల్ హబ్ సెంటర్‌లో వివిధ కోర్సుల్లో ఉచిత శిక్షణ పొందిన వారికి ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని స్థానిక ఎస్ ఆర్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.చంద్రమౌళి తెలిపారు. కళాశాలలోని స్కిల్ హబ్ సెంటర్‌లో మంగళవారం వివిధ కోర్సుల్లో శిక్షణ పూర్తి చేసుకొని, ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఆయన మాట్లాడుతూ నగరి నియోజకవర్గం లోని నిరుద్యోగ యువతీ యువకులకు స్కిల్ హబ్ సెంటర్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం డొమెస్టిక్ ఐటీ హెల్ప్‌డెస్క్ అటెండెంట్ కోర్సులో 9 మంది, టైలరింగ్ కోర్సులో 20 మంది మూడు నెలల ఉచిత శిక్షణ పూర్తిచేసుకొని సర్టిఫికెట్లు అందుకున్నట్లు వివరించారు. శిక్షణ పొందిన వారికి స్కిల్ ఇండియా సర్టిఫికెట్ ఇవ్వడంతో పాటు ఉపాధి అవకాశా లను కల్పించనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్స్ జి.కో టీశ్వరయ్య, ఎం.నరసింహులు, స్కిల్ హబ్ ఇన్‌చార్జి టి.నరసింహులు, కో-ఆ ర్డినేటర్స్ సుజన, రసూల్, ట్రైనర్స్ కిషోర్, పర్వీన్‌భాను పాల్గొన్నారు.

పుట్టిన బిడ్డకు తల్లిపాలే అమృతం

కార్వేటినగరం: పుట్టిన బిడ్డకు తల్లిపాలు అమృతంతో సమానమని ఐసీడీఎస్ సూపర్ వైజర్ రోజా రమణి అన్నారు. మంగళవారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మం డలంలోని ఆర్కేవీబీ పేట పంచాయతీ ఇందిరాకాలనీ అంగన్‌వాడి కేంద్రంలో అవగా హన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గర్భవతులకు, బాలింతలకు తల్లిపాలపై అవగా హన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సుబ్బులక్ష్మి, మమత, తేజ, కుమారి, నిర్మల, రాణెమ్మ, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

గంగాధరనెల్లూరు : పుట్టిన బిడ్డ నుంచి రెండేళ్ల వరకు తల్లీ పాలనే ఇవ్వాలని అంగన్ వాడీ సూపర్‌వైజర్ అనురాధ అన్నారు. స్థానిక ఎన్టీఆర్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలపై అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ చేశారు. కార్యక్రమంలో టీచర్ పద్మజ, సంగీత పాల్గొన్నారు.

ఆముదాల దళితవాడలో..

పాలసముద్రం: మండలంలోని ఆముదాల దళితవాడ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళ వారం తల్లిపాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జయశ్రీ మాట్లాడారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ లత, క్రిష్ణవేణి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పౌష్టికాహారం విధిగా తీసుకోవాలి

నింద్ర: మండలంలోని బాలింతలు, కిషోర బాలికలు నిత్యం విధిగా పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ శ్యామల అన్నారు. ఆమె మంగళవారం అత్తూరు, అగరం గ్రామాల్లోని అంగన్ వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారంపై అవగా హన కల్పించారు.

ధనలక్ష్మిగా నేత్ర ప్రదాయిని



పట్టణ పరిధిలోని నేత్రప్రదాయిని దేశమ్మ దేవాలయంలో మంగళవారం ఆడి ఉత్సవాల్లో భాగంగా ధనలక్ష్మి అలం కారం భక్తులను సంభ్రమాశ్చర్యలకు లోనుచేసింది. ఉత్సవ మూర్తితోపాటు మూలవర్లను రూపాయి నోట్లతో ఆకర్షణీ యంగా అలంకరించారు. ఈ అలంకరణకు టీఆర్ కండ్రి గకు చెందిన శేఖర్, విమల దంపతులు దాతలుగా వ్యవహ రించారు. 24 ఏళ్ల నుంచి ఆడి నెల మంగళవారం రోజున అమ్మవారికి అలంకరణలు, అన్నదానం చేస్తున్నట్లు దాతలు తెలిపారు. అమ్మవారి అలంకరణకు రూ.1.75 లక్షలు విని యోగించినట్లు నిర్వాహకులు వివరించారు. ఆలయంలో కిక్కిరిసిన భక్తులు అమ్మవారి అలంకరణలను దర్శిం చుకొని ముగ్ధులయ్యారు. - నగరి

అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి



మాట్లాడుతున్న అధికారులు

కార్వేటినగరం : అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జాతీయ పథకాల పర్యవేక్షణ బృందం(ఎన్ఎల్ఎమ్) సభ్యులు ప్రశాంత్, మణికంఠ తెలిపారు. మంగళవారం మండలం లోని అన్నూరు గ్రామ పంచాయతీలో వారు పర్యటించారు. సమావే శంలో మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా మంజూరైన పథ కాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. డీఆర్డీ పీడీ శ్రీదేవి, డీడబ్ల్యుఎంఎం అడిషనల్ పీడీ మల్లికార్జున, ఏపీడీ సునీత్‌కుమార్, ఎంపీడీఓ చంద్రమౌళి పాల్గొన్నారు

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
గంగాధర నెల్లూరు : 95539 55610
నగరి : 95539 55609